# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం | 30 అక్టోబర్ 2025 | పేజీలు 8


# కిషన్ రెడ్డీ..యూసూఫ్ గూడా చౌరస్తాకు రా! బీజేపీ తెలంగాణకు ఏం ఇచ్చిందో చర్చిద్దాం



హైదరాబాద్ పెన్ పవర్: 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏం ఇచ్చింది.? మీరు ఏం తెచ్చారో చెప్తారా..? యూసూఫ్ గూడా చౌరస్తాలో చర్చచేద్దాం రండి..?" అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ సవాలు విసిరారు. గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. - మిగతా 3లో...

# రూ.39 కోట్ల విలువైన పార్క్ స్థలాన్ని రక్షించిన "హైడ్రా"..!

నిజాంపేట్ బృందావన్ కాలనీ పార్కు స్థలానికి, హైడ్రా ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డు ఏర్పాటు..




- 2020 లోనే కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సంబంధిత స్థలాన్ని పార్క్‌కి కేటాయింపు..
- పార్క్ అభివృద్ధికి నిజాంపేట్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..!
- రూ.39 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను..
- అటు అభివృద్ధి లేక..! ఇటు అధికారుల పర్యవేక్షణ లేక..! ఆక్రమణకు యత్నం..!
- పలుమార్లు ఆకుల సతీష్ టీమ్ ఫిర్యాదులతో స్పందించిన హైడ్రా కమిషనర్..
- బుధవారం సంబంధిత పార్కుస్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు..
- హర్షం వ్యక్తం చేసిన ఆకుల సతీష్ టీమ్ కృషికి లభించిందని హర్షధ్వానాలు..
- హైడ్రా అధికారులకి-ఆకుల సతీష్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు..

## నిజాంపేట్ పరిధిలోని 23 గుం. పార్క్ స్థలానికి హైడ్రా ఫెన్సింగ్..



పార్కుస్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటుపై ఆకుల సతీష్ టీమ్ హర్షం..

-2లో

లిప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేకంగా నియమించిన "రెవెన్యూ యంత్రాంగమే".. అక్రమార్కుల కోసం తమ విధులు, అన్నట్టు వ్యవహరిస్తుంటే..! భూ పరిరక్షణకు తమ టీమ్‌తో ఆకుల సతీష్ యుద్ధం చేస్తున్నారు.. ఈ వ్యవహారంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని, ముందుకు సాగుతుంటే..! అండగా ఉండాల్సిన కొందరు, ఆకుల సతీష్ ఎదుగుదలను జీర్ణించుకోలేక.. తమ నైజాన్ని బహిర్గతం చేశారు.. అక్రమార్కులకు అండగా ఉంటూనే, సతీష్‌కి వ్యతిరేకంగా వ్యవహరించారు.. అయినప్పటికీ అధైర్య పడకుండా, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై పోరాటం సాగిస్తూనే ఉన్నాడు.. అలుపెరుగని పోరాటానికి మరో మైలురాయిని చేరుకున్నాడు ఆకుల సతీష్.. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో, అధికారుల నిర్లక్ష్యంతో..! సుమారు 00-23 గుంటల పార్కు స్థలం కబ్జాయత్నానికి కళ్ళెం వేశాడు.. చివరికి సతీష్ పోరాటానికి ఫలితం లభించింది.. బుధవారం సంబంధిత స్థలానికి హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేసి రూ.39. కోట్లు విలువైన పార్కు స్థలాన్ని కాపాడటంపై ఆకుల సతీష్ టీమ్ హర్షం వ్యక్తం చేశారు.. ఇటు స్థానికులు కూడా సతీష్ టీమ్‌ను అభినందించారు.. దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 29:

# 137 రైళ్లు రద్దు... 30 దారిమళ్లింపు

- డోర్నకల్ స్టేషన్‌లో ట్రాక్‌పైకి నీళ్లు... సాయంత్రానికి రైళ్ల పునరుద్ధరణ
- బస్సు సర్వీసులపైనా వర్షాల ప్రభావం
- డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో ట్రాక్‌పైకి చేరిన నీళ్లు... నిలిచిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్

-3 లో



# హెచ్చరికలు బేఖాతరు..

## వరద నీటిలో కొట్టుకుపోయిన డీసీఎం... డ్రైవర్ గల్లంతు..

- మొంథా తుపాను కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు
- ఖమ్మం జిల్లాలో ఉప్పొంగిన నిమ్మవాగు
- స్థానికుల హెచ్చరికలు పట్టించుకోని డీసీఎం డ్రైవర్
- వరద ప్రవాహంలో వాహనంతో పాటు కొట్టుకుపోయిన వైనం
- గల్లంతైన డ్రైవర్ కోసం కొనసాగుతున్న గాలింపు

-7 లో



# రూ.39 కోట్ల విలువైన పార్క్ స్థలాన్ని రక్షించిన "హైడ్రా"..!

## నిజాంపేట్ పరిధిలోని 23 గుం. పార్క్ స్థలానికి హైడ్రా ఫెన్సింగ్..

నిజాంపేట్ బృందావన్ కాలనీ పార్కు స్థలానికి, హైడ్రా ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డు ఏర్పాటు..






పార్కుస్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటుపై ఆకుల సతీష్ టీమ్ హర్షం..








- 2020 లోనే కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సంబంధిత స్థలాన్ని పార్క్‌కి కేటాయింపు..
- పార్క్ అభివృద్ధికి నిజాంపేట్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..!
- రూ.39 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను..
- అటు అభివృద్ధి లేక..! ఇటు అధికారుల పర్యవేక్షణ లేక..! ఆక్రమణకు యత్నం..!
- పలుమార్లు ఆకుల సతీష్ టీమ్ ఫిర్యాదులతో స్పందించిన హైడ్రా కమిషనర్..
- బుధవారం సంబంధిత పార్కుస్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు..
- హర్షం వ్యక్తం చేసిన ఆకుల సతీష్ టీమ్ కృషికి లభించిందని హర్షధ్వానాలు..
- హైడ్రా అధికారులకి-ఆకుల సతీష్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు..

లిప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేకంగా నియమించిన "రెవెన్యూ యంత్రాంగమే".. అక్రమార్కుల కోసం తమ విధులు, అన్నట్టు వ్యవహరిస్తుంటే..! భూ పరిరక్షణకు తమ టీమ్‌తో ఆకుల సతీష్ యుద్ధం చేస్తున్నారు.. ఈ వ్యవహారంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని, ముందుకు సాగుతుంటే..! అండగా ఉండాల్సిన కొందరు, ఆకుల సతీష్ ఎదుగుదలను జీర్ణించుకోలేక.. తమ నైజాన్ని బహిర్గతం చేశారు.. అక్రమార్కులకు అండగా ఉంటూనే, సతీష్‌కి వ్యతిరేకంగా వ్యవహరించారు.. అయినప్పటికీ అధైర్య పడకుండా, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై పోరాటం సాగిస్తూనే ఉన్నాడు.. అలుపెరుగని పోరాటానికి మరో మైలురాయిని చేరుకున్నాడు ఆకుల సతీష్.. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో, అధికారుల నిర్లక్ష్యంతో..! సుమారు 00-23 గుంటల పార్కు స్థలం కబ్జాయత్నానికి కళ్ళెం వేశాడు.. చివరికి సతీష్ పోరాటానికి ఫలితం లభించింది.. బుధవారం సంబంధిత స్థలానికి హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేసి రూ.39. కోట్లు విలువైన పార్కు స్థలాన్ని కాపాడటంపై ఆకుల సతీష్ టీమ్ హర్షం వ్యక్తం చేశారు.. ఇటు స్థానికులు కూడా సతీష్ టీమ్‌ను అభినందించారు..

**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 29:**



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

Office of the Tahsildar,
Bachupally Tahsil,
Medchal-Malkajgiri District.

Lr.No.C/RTI/72-115 /2025

ENDORSEMENT

Dated: -10-2025

Sub:- RTI Act, 2005 - Medchal-Malkajgiri District - Malkajgiri Division – Bachupally Tahsil – Nizampet Village - Request to furnish the documents under RTI Act – Reg.

Ref:- A/o Sri. Akula Sathish , R/o P. No. 20-402, Nizampet., Medchal-Malkajgiri District. T. S. Contact :9912345194 dt:04.10.2025.


****

| S. No | Requested Information | Furnished Information |
|---|---|---|
| 1. | Requested to furnish the information of Sy.No.93 of Nizampet Village. | It is informed that the available information of sy.no.93 of Nizampet village is enclosed herewith |

To,
Sri/Smt. Akula Sathish
R/o.Nizampet.

APIO/Senior Assitant,
Bachupally Tahsil.

PIO/Naib Tahsildar
Bachupally Mandal
Medchal-Malkajgiri District



LOCATION SKETCH

93 part

| Sl no | Sy.No | Sy.No Total Extent Ac-Gts | Public Park Extent Ac-Gts | Mark |
|---|---|---|---|---|
| 01 | 93 | 00-34 | 00-23 | |

Prepared by
Dy. Inspector of Survey
O/o R.D.O. Malkajgiri Division
Medchal-Malkajgiri Dist.

Village : Nizampet
Mandal : Bachupally
District : Medchal-Malkajgiri
Scale : Not to scale

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 93, బృందావన్ కాలనీలో ఉన్న సుమారు 23 గుంటల ప్రభుత్వ పార్క్ స్థలంను కబ్జా యత్నాల నుంచి హైడ్రా అధికారులు రక్షించారు.. 2020 లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సంబంధిత పార్కు స్థలాన్ని పార్క్‌గా ప్రకటించినప్పటికీ..!మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో, పార్కుస్థలం అభివృద్ధి జరగకపోవడంతో ఇటీవల కొంతమంది, కబ్జాదారులు ఆక్రమణకు యత్నించారు..దీంతో కాలనీ వాసులతో, ఆకుల సతీష్ టీమ్ కలిసి పలుమార్లు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో, బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.. వరుస ఫిర్యాదులతో స్పందించిన ఆర్డీవో %-% డీఐ సర్వే నిర్వహించి ఆ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. ఆ నివేదిక ఆధారంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు మెమొరాండం అందజేయగా..! ఆయన ఆదేశాల మేరకు హైడ్రా సీఐ నరేష్ ఆధ్వర్యంలో పార్క్ స్థలానికి బుధవారం ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేశారు.. దీంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ తమ ఫిర్యాదు మేరకి అత్యంత విలువైన రూ.39 కోట్లు విలువచేసే "పార్క్ స్థలాన్ని కాపాడిన హైడ్రా కమిషనర్ అండ్ అధికారులకు ఆకుల సతీష్ టీమ్ తరపున, సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.. హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేసి, కాపాడిన పార్కుస్థలం అభివృద్ధి చేసి ప్రజా వినియోగంలోకి తేవాలని మున్సిపల్ కమిషనర్ నిధులు కేటాయించాలని సతీష్ అన్నారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చంద్రశేఖర్, కమేశ్వర్ రావు, మురళీధర్ రావు, సతీష్, శరత్ కుమార్, సుధీంద్ర వేర్ణా, ఎస్. కమేశ్వర రావు, సైలజా, కుసుమ, స్వాతి, కృష్ణ కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..




హైడ్రా అధికారులకి కృతజ్ఞతలు తెలుపుతున్న స్థానికులు..

# నాకు బ్రేకప్ అయ్యింది.. లీవ్ కావాలి సర్.. ఢిల్లీలో మహిళా ఉద్యోగి మెయిల్‌తో సీఈఓ షాక్.. ఏం చేశాడంటే

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజుల్లో లవ్ లో పడటం.. బ్రేకప్ అవ్వటం.. క్వైట్ కామన్. లవ్ ఫెయిల్ అయితే అబ్బాయిలు ఫ్రెండ్స్ తో షేర్ చేసుకుంటుంటారు కానీ.. అమ్మాయిలు ఎక్కువ శాతం తమలోనే దాచుకుని కుమిలి పోతుంటారు. అయితే బ్రేక్ అయిన ముచ్చట ఆఫీస్ సీఈఓ కు చెప్పి లీవ్ అడగటం దాదాపు ఎక్కడా ఉండదు. ఎలాంటి మొహమాటం లేకుండా లీవ్ కావాలి సర్ అని ఏకంగా సీఈఓకే మెయిల్ చేసిన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఢిల్లీ-గుర్గాన్ లో ఓ కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి చేసిన మెయిల్ గురించి సీఈఓ జస్వీర్ సింగ్ ఎక్స్ లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు తను చూసిన అప్లికేషన్లలో ఇదే అత్యంత నిజాయితీ కలిగిన లీవ్ లెటర్ గా ఆయన కొనియాడారు. జనరేషన్ జెడ్ ( జెన్-%% ) ఏ విషయాన్ని దాచరు. అంటే ఈ జనరేషన్ యూత్ ఏ విషయాన్నైనా ఓపెన్ గా మాట్లాడతారు. వాళ్ల ఆలోచనలు, మానసిక స్థితి గురించి సంకోచం లేకుండా షేర్ చేసుకుంటారు.. అంటూ జస్వీర్





చెప్పుకొచ్చాడు. పని చేయడానికి ఇబ్బందిగా ఉంది..తన ఆఫీసులో ఒక ఎంప్లాయ్ నుంచి ఒక మెయిల్ వచ్చింది. బ్రేకప్ కారణంగా వర్క్ పై ఫోకస్ చేయలేక పోతున్నా.. రికవర్ అయ్యేందుకు కొన్ని రోజులు కావాలి.. అక్టోబర్ 28 నుంచి నవంబర్ 8వ తేదీ వరకు లీవ్ కావాలి.. అంటూ ఎంప్లాయ్ మెయిల్ పంపిందని జస్వీర్ సింగ్ పోస్ట్ చేశాడు. ఆమె మానసికంగా కోలుకునేందుకు లీవ్ ఇచ్చినట్లు చెప్పాడు. అదే విధంగా ప్రశాంతంగా రెస్ట్ తీసుకోమని.. పూర్తిగా రికవర్ అయ్యాకే ఆఫీస్ కు రమ్మని ధైర్యం చెప్పినట్లు పోస్ట్ చేశాడు.

**సీఈఓ పై నెటిజన్ల ప్రశంసలు:**

నిర్మొహమాటంగా బ్రేకప్ నుంచి కోలుకునేందుకు లీవ్ అడిగిన ఎంప్లాయ్ ని నెటిజన్లు అభినందిస్తున్నారు. అదే విధంగా బాస్ సపోర్ట్ ను కూడా కొనియాడతున్నారు. ఆఫీస్ కల్చర్ చేంజ్ అవుతోంది. మానసిక సమస్యలు, ఎమోషన్స్ ను కూడా అర్థం చేసుకునే బాస్ లు ఉండటం లక్కీ.. అంటూ రిప్లై ఇస్తున్నారు. పెళ్లికి కూడా ఇన్ని రోజులు తీసుకోరేమో అంటూ మరొకరు కామెడీ చేయబోయారు. బ్రేకప్ నుంచి బయట పడేందుకు పెళ్లి కంటే ఎక్కువ సెలవులు కావాలి అని నేను నమ్ముతా.. అంటూ రిప్లై ఇచ్చాడు.

# FASTag యూజర్లకు హెచ్చరిక.. KYC పూర్తి చేయకుంటే ఆటోమ్యాటిక్ డీయాక్టివేషన్..




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో వాహనదారు ఉపయోగించే ఫాస్ట్‌ట్యాగ్ విధానంలో మరో కొత్త మార్పును ప్రభుత్వం అమలు చేసింది. అక్టోబర్ 31, 2024 నుంచి కేంద్ర ప్రభుత్వం కొత్త KYV(Know Your Vehicle) నిబంధనను ప్రవేశపెట్టింది. దీని ద్వారా వాహనం దానికి అనుసంధానమైన ఫాస్ట్‌ట్యాగ్ సరిపోతున్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించాల్సి ఉంటుంది. దీనిని ఫాస్ట్‌ట్యాగ´(FASTag) మోసాలను అరికట్టడమే లక్ష్యంగా రూపొందించారు.దేశంలోని అనేక ప్రాంతాల్లో ట్రక్కులు, కార్ల కోసం తీసుకొచ్చిన ఫాస్ట్‌ట్యాగ్ లను మార్చి వాడుతున్నారన్న ఫిర్యాదులు ప్రభుత్వానికి ఎక్కువయ్యాయి. ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం జరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌పోర్ట్ శాఖ కొత్తగా %ఖ్ఎ% విధానాన్ని తీసుకువచ్చింది. దీనిలో భాగంగా ప్రతి వాహన యజమాని మూడేళ్లకు ఒకసారి తన వాహనానికి సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. అందులో రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ వాహన ముందుభాగం ఫోటో, ఫాస్ట్‌ట్యాగ్ స్పష్టంగా కనిపించేలా ఫొటో, వాహన నంబర్ ఉన్న ఫోటోతో పాటు వాహనం ప్రక్క నుంచి తీసిన ఫొటోలు.. వాహనంలో ఎన్ని యాక్సిల్స్ ఉన్నాయో చూపించే విధంగా ఉండాలి. ఈ వివరాలను ఫాస్ట్‌ట్యాగ్ జారీచేసే బ్యాంకు లేదా సంస్థ వాహన్ డేటాబేస్‌తో సరిపోల్చి అథెంటికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది.

కేవైసీ అథెంటికేషన్ పూర్తి కాకపోతే ఫాస్ట్‌ట్యాగ్ ఆటోమేటిక్‌గా నిలిపివేయబడుతుంది. అందువల్ల అన్ని వాహనదారులు నిర్దేశిత గడువులోపు తమ KYV ప్రక్రియను పూర్తి చేయాల్సిందే. ఈ విధానం వాహనాలను సరిగ్గా గుర్తించేలా చేస్తూ టోల్ చార్జీలలో పారదర్శకత తీసుకురానుంది. ఫాస్ట్‌ట్యాగ్ యూజర్లు తమ బ్యాంకు యాప్ లేదా అధికారిక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వివరాలను అప్‌డేట్ చేయవచ్చు. ఫోటోలు స్పష్టంగా ఉండేలా, ఫైల్ సైజు పరిమితికి లోబడి అప్లోడ్ చేయాల్సి ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు.

వాహనదారులు సకాలంలో %ఖ్ఎ% ప్రక్రియను పూర్తి చేయకపోతే టోల్ గేట్ల వద్ద ట్యాగ్ పనిచేయకపోవచ్చు. ఈ కొత్త వ్యవస్థ వాహన మోసాలను తగ్గించటంలో మరియు నియంత్రణను బలోపేతం చేయటంలో కీలక పాత్ర పోషిస్తుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ఫాస్ట్‌ట్యాగ్ సదుపాయం నిరంతరంగా కొనసాగాలంటే వాహనదారులు అన్ని అవసరమైన పత్రాలను సమయానికి అప్ డేట్ చేయటం తప్పనిసరిగా వారు హెచ్చరిస్తున్నారు.

## 137 రైళ్లు రద్దు... 30 దారిమళ్లింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** మొంథా తుపాను ప్రభావం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజా రవాణా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ద.మ. రైల్వే మంగళ, బుధవారాల్లో 137 రైళ్లను పూర్తిగా, ఏడు రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. 30 రైళ్లను దారిమళ్లించింది. మహబూబాబాద్-డోర్నకల్-ఖమ్మం-సికింద్రాబాద్ మార్గంలో భారీగా కురిసిన వానలు, నీటమునిగిన పట్టాల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. ఏపీలోని తీర ప్రాంతాలకు, తుపాను ప్రభావం అధికంగా ఉన్న నగరాలకు బస్సు సర్వీసుల్ని టీజీఎస్ఆర్టీసీ రద్దు చేసింది. తెలంగాణ పరిధిలో జిల్లా బస్సులను, హైదరాబాద్‌లో సిటీ సర్వీసులను కుదించింది.

**పట్టాలపైకి నీళ్లు**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో బుధవారం ట్రాక్‌పైకి నీళ్లు చేరాయి. భారీ వర్షానికి తోడు సమీప కొర్లకుంటలోని వరద ఒక్కసారిగా స్టేషన్‌లోకి పోటెత్తింది. యార్డు సెక్షన్‌లోని ట్రాక్‌తోపాటు స్టేషన్‌లోని ట్రాక్ నీటమునిగింది. అదే సమయంలో గుంటూరు, సికింద్రాబాద్ మధ్య నడిచే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వచ్చి ఆగింది. దీంతో ఇరువైపులా రైళ్ల రాకపోకల్ని నిలిపివేశారు. సికింద్రాబాద్-కాజీపేట- వరంగల్-డోర్నకల్-విజయవాడ, సికింద్రాబాద్-నడికుడి మార్గాల్లో నడిచే 11 రైళ్లను రద్దు చేశారు. కొన్ని దూరప్రాంత రైళ్లను దారిమళ్లించారు.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్ డోర్నకల్‌లోనే ఆగిపోడంతో ప్రయాణికులు... ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మహబూబాబాద్, ఖమ్మం, కాజీపేట వెళ్లాల్సిన ప్రయాణికులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయించారు. ప్రయాణికులకు స్థానికులు, పోలీసులు ఆహారం సమకూర్చారు. అనంతరం రైలును వరంగల్‌కు తరలించారు. డోర్నకల్ స్టేషన్‌లో సాయంత్రం వరద తగ్గడంతో రైళ్ల రాకపోకల్ని పునరుద్ధరించారు. డోర్నకల్ వైపు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్(20833)ను ఖమ్మం స్టేషన్‌లో నిలిపివేశారు. 20 మంది ప్రయాణికులను అధికారులు ఆర్టీసీ బస్సులో వరంగల్ పంపించారు. అనంతరం రైలును వెనక్కి మళ్లించి విజయవాడ, గుంటూరు మీదుగా సికింద్రాబాద్ పంపించారు.

కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను మహబూబాబాద్‌లో దాదాపు ఐదు గంటలపాటు నిలిపివేశారు. ఆ తర్వాత వరంగల్‌కు పంపించారు. గుండ్రాతిమడుగులో ఆగిన కోణార్క్‌ను వెనక్కి మళ్లించారు.

కాకినాడ నుంచి షిర్డీ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు రెండున్నర గంటలపాటు ఖమ్మంజిల్లా మధిరలో ఆగిపోయింది.

'పూర్తిగా రద్దయిన రైళ్ల ప్రయాణికులకు టికెట్ డబ్బుల్ని రీఫండ్ చేస్తాం. ఫిజికల్ టికెట్ తీసుకున్నవారు స్టేషన్‌కు వెళ్లి రద్దు చేసుకుని సొమ్ము పొందాలి. ఆన్‌లైన్‌లో టికెట్ తీసుకున్నవారికి బ్యాంకు ఖాతాలో ఆటోమేటిక్‌గా జమవుతాయి' అని ద.మ. రైల్వే ఐఆర్‌టీఎస్ అధికారి శ్రీధర్ తెలిపారు.

### కిషన్ రెడ్డీ..యూసూఫ్ గూడా చౌరస్తాకు రా! బీజేపీ

## తెలంగాణకు ఏం ఇచ్చిందో చర్చిద్దాం

- మొదటి పేజి తరువాయి

పదేండ్లు రాష్ట్రా న్ని పాలించిన బీఆర్ఎస్ బాకీ కార్డు పట్టు కొని తిరుగుతూ డైవర్షన్ పాలిటిక్స్ కు పా ల్పడుతోందని అన్నారు. ప్రతి బిడ్డ నెత్తి మీద రూ.2 లక్షల అప్పుమోపిన బీఆర్ఎస్ నేతలు అసలైన బాకీ కార్డు దారులని విమర్శించా రు. జూబ్లీహిల్స్ లో తమ అభ్యర్థి ని నామ మాత్రంగా బీజేపీ నామమాత్రంగా పోటీలో పెట్టిందన్నారు. లంకల దీపక్ రెడ్డికి 10 వేల ఓట్లు కూడా రావన్నారు. రెండు పార్టీల లో పాయకారి ఒప్పందం లో భాగంగానే బిజెపి ప్రచారం చేస్తోందని విమర్శించారు. రెండు పార్టీల మధ్య అవగాహన ఉందని రాజాసింగ్ అంటున్నా రని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మైక్ కిషన్ రెడ్డి గొంతులోనే ఉందని అన్నారు. ఉచిత బస్సు ఎత్తేసే ఆలోచన బీఆర్ఎస్ కు ఉందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె ల్సీ కవిత ఆరోపణలకు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# మ్యూచువల్ ఫండ్ రూల్స్ మార్చేస్తున్న సెబీ.. ఇన్వెస్టర్లకు పెరగనున్న లాభాలు..




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ పెట్టుబడిదారుల కోసం మ్యూచువల్ ఫండ్ రంగంలో పెద్ద మార్పుల దిశగా మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ SEBI కొత్త ప్రతిపాదనలు తీసుకొస్తోంది. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లకు మరింత లాభం చేకూరేలా.. పారదర్శకతను పెంచేలా, ఖర్చులను తగ్గించేలా మార్పులను సూచించింది సెబీ.

ప్రస్తుతం ఉన్న 1996 మ్యూచువల్ ఫండ్ నిబంధనలను సమీక్షిస్తూ.. సెబీ కొత్త కన్సల్టేషన్ పేపర్ విడుదల చేసింది. ఇందులో మ్యూచువల్ ఫండ్ కంపెనీల ఖర్చు నమూనాల్లో మార్పులు చేయాలని సూచించింది. ముఖ్యంగా బ్రోకరేజ్ అండ్ ట్రాన్సాక్షన్ ఖర్చులపై గరిష్ట పరిమితులను భారీగా తగ్గించాలని ప్రతిపాదించింది. క్యాష్ మార్కెట్‌లో ట్రేడులకు గరిష్ట బ్రోకరేజ్ 12 బేసిస్ పాయింట్ల నుంచి 2 పాయింట్లకు తగ్గించాలని.. డెరివేటివ్స్ ట్రేడింగ్‌లో 5 బేసిస్ పాయింట్ల నుంచి 1 బేసిక్ పాయింట్ వరకు ఖర్చును తగ్గించాలని సెబీ సూచించింది. ఈ మార్పులు నేరుగా పెట్టుబడిదారులకు సేవింగ్స్ రూపంలో ప్రయోజనం అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. 2018 నుంచి అమల్లో ఉన్న అదనపు 5 బేసిస్ పాయింట్స్ మొత్తం ఆస్తుల పై వసూలు చేసే ఖర్చును రద్దుచేయాలని కూడా సెబీ ప్రతిపాదించింది. దీనికి బదులుగా యాక్టివ్ ఓపెన్-ఎండెడ్ ఫండ్స్ కోసం ప్రాథమిక ఖర్చు పరిమితిని 5 బేసిస్ పాయింట్ల మేర పెంచనుంది. ఖర్చుల వివరణల్లో పారదర్శకత కోసం.. టాక్సెస్, ప్రభుత్వ ఛార్జీలు (STT, GST, స్టాంప్ డ్యూటీ మొదలైనవి)లను మ్యూచువల్ ఫండ్ ఖర్చులో చూపకుండా వేరుగా ప్రకటించాలని మరో సెబీ సూచించింది. దీంతో టోటల్ ఎక్స్‌పెన్స్ రేషియోలో ఫండ్ మేనేజ్‌మెంట్ ఖర్చులు మాత్రమే కనిపించనున్నాయి.

అలాగే పనితీరు ఆధారంగా ఫీజు నిర్ణయించే "పర్ఫార్మెన్స్-లింక్డ్ టోటల్ ఎక్స్‌పెన్స్ రేషియో" పద్ధతిని ప్రవేశపెట్టాలని సెబీ యోచిస్తోంది. ఇందులో ఫండ్ పనితీరు బాగుంటే ఏఎంసీలు కొంచెం ఎక్కువ ఫీజు వసూలు చేయగలవు. పనితీరు తగ్గితే తక్కువ వసూలు చేయాల్సి ఉంటుంది. అలాగే కొత్త ఫండ్ ఆఫర్ల(%చీఖీం%) ప్రారంభించేటప్పుడు ఏర్పడే ఖర్చులను ఫండ్ కాకుండా ఏఎంసీ స్వయంగా భరించాలని సెబీ స్పష్టం చేసింది. ఈ చర్య పెట్టుబడిదారుల ప్రయోజనాన్ని కాపాడి.. బాధ్యతను సంస్థలపై ఉంచుతుంది. ఈ ప్రతిపాదనలు అమల్లోకి వస్తే, భారతీయ మ్యూచువల్ ఫండ్ రంగం మరింత పారదర్శకంగా మారుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు

# వరంగల్ సిటీలో కుండపోత వర్షం : రోడ్లపై నదుల్లా పారుతున్న నీళ్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** తీరం దాటిన తుఫాన్ మోంథా ఎఫెక్ట్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో ఆకస్మిక వరదలు.. ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. 16 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ జారీ చేయగా.. రాబోయే 24 గంటలు అంటే.. అక్టోబర్ 30వ తేదీ వరకు జాగ్రత్తగా ఉండాలని జనాన్ని అప్రమత్తం చేసింది వెదర్ డిపార్ట్ మెంట్.వరంగల్ సిటీలో కుండపోత వర్షం.. అలా ఇలా కాదు.. సిటీలో వరదలు పోటెత్తాయా అన్నంతగా వర్షం బీభత్సంగా పడుతుంది. వరంగల్, హనుమకొండలోని ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లపై నీళ్లు నదుల్లా పారుతున్నాయి. ఆగకుండా పడుతున్న వర్షానికి వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్, CKM హాస్పిటల్ ఏరియా.. జెపిన్ రోడ్, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్ రోడ్లు అన్నీ జలమయం అయ్యాయి. మెయిన్ రోడ్లపై మోకాళ్ల లోతు నీళ్లు వచ్చాయి. జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడే విధంగా వర్షం పడుతుంది. వరంగల్ సిటీలోని అండర్ బ్రిడ్జి కింద నీళ్లు రావటంతో రాకపోకలకు బ్రేక్ పడింది. బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు.. వాహనాలను దారి మళ్లిస్తున్నారు.

ఇక హనుమకొండ విషయానికి వస్తే వర్ష బీభత్సం బెంబేలెత్తిస్తోంది. కాలనీలు అన్నీ జలమయం అయ్యాయి. గోకుల్ నగర్, క్రాంతినగర్, రాంనగర్ కాలనీల్లో రోడ్లపై మోకాళ్ల లోతు నీళ్లు వచ్చాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి.ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షంలో వరంగల్, హనుమకొండలోని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి నీళ్లు వచ్చాయి. ఏపీలో తుఫాన్ తీరం దాటిన తర్వాత.. ఆ ప్రభావం తెలంగాణపై తీవ్రంగా పడింది. వరంగల్ ఏరియాలో 15 సెంటీమీటర్లపైనే వర్షం నమోదైంది. అక్టోబర్ 29వ తేదీ బుధవారం అంతా భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

## పీవీ ఎక్స్‌ప్రెస్ హైవేపై కారు ప్రమాదం..ట్రాఫిక్ క్లియర్ చేసిన మంత్రి వాకిటి



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ పీవీ నర్సింహారావు ఎక్స్ ప్రెస్ హైవేపై కారు ప్రమాదానికి గురైంది. కారు డ్యామేజ్ కావడంతో అక్కడే ఆగిపోయింది. దీంతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు వాహనాన్ని పక్కకు తొలగించేందుకు జేసీబీ కోసం ఎదురు చూస్తున్నారు. అయితే అదే సమయానికి దేవరకద్ర నియోజకవర్గం పర్యటనలో భాగంగా అటు వైపు వెళ్తున్న మంత్రి వాకిటి శ్రీహరి తన కాన్వాయ్ ను ఆపి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. కారు రోడ్డుకు అడ్డంగా ఉందని తన సిబ్బందితో పక్కకు నెట్టించి ట్రాఫిక్ క్లియర్ చేయించి అక్కడి నుంచి వెళ్లిపోయారు మంత్రి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మంత్రి చేసిన పనిని పలువురు నెటిజన్స్ ప్రశంసిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు చేయాల్సిన పని కదా.. తమకెందుకు అని అనుకోకుండా..ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి ట్రాఫిక్ క్లియర్ చేయడాన్ని అభినందిస్తున్నారు.

## హైదరాబాద్ జంట జలాశయాల గేట్లు ఓపెన్..మూసీకి భారీ వరద



**హైదరాబాద్ పెన్ పవర్:** సిటీ జంట జలాశయాలైన హిమాయత్? సాగర్, ఉస్మాన్ సాగర్?కు భారీగా వరద నీరు చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ఈ జలాశయాలకు వరద నీరు పెరుగుతోంది. దీంతో జలమండలి అధికారులు జలాశయాల గేట్లను ఎత్తి నీటిని మూసీలోకి వదిలిపెట్టారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నుంచి మూసీకి 6,600 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు అధికారులు. ఉస్మాన్ సాగర్ కి 1800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా.. 6 గేట్లు ఎత్తి 2,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ కి 2,220 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా... 4 గేట్లు ఎత్తి 4 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. ఎగువ ప్రాంతాల్లో వర్షం పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తి మూసీకి నీటిని వదలనున్నారు అధికారులు. గేట్లు ఎత్తడంతో ముంపు ప్రాంతాలకు అలర్జ్ జారీ చేశారు జీహెచ్ఎంసీ అధికారులు. చాదర్ ఘాట్, మూసారంబాగ్ ప్రాంతాలకు హెచ్చరిక జారీ చేశారు. నార్సింగి, మంచిరేవులకు రాకపోకలు నిలిచిపోయాయి.

## తిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాదం.. బైకర్లకు గాయాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలకు ప్రయాణించే రెండో ఘాట్ రోడ్డులో ప్రమాదం చోటుచేసుకుంది. (అక్టోబర్ 29న) జరిగిన ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సదరు టూవీలర్లపై ప్రయాణం చేస్తున్న ఇద్దరు వాహనదారులు గాయపడినట్లు ప్రాథమికంగా వెల్లడైంది.


బైక్స్ ఒకదానిని మరొకటి ఢీకొన్న ప్రమాద ఘటన అలిపిరి చెక్ పోస్ట్ దాటిన వెంటనే చోటు చేసుకుంది. విషయం తెలిసిన వెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. గాయపడిన వ్యక్తులను ఆస్పత్రికి తరలించి అవసరమైన వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన కారణంగా ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బంది కొంత ఆలస్యానికి కారణమైంది. దీంతో అధికారులు ట్రాఫిక్ నియంత్రణలో ప్రత్యేక దృష్టి పెట్టి రద్దీని క్లియర్ చేశారు. ఘాట్ రోడ్ ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని, స్పీడ్ లిమిట్స్ అతిక్రమించటం, ఓవర్ టేక్ చేయటం వంటివి మానుకోవాలని అధికారులు చెబుతున్నారు.

## కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడింద్రు.. వికారాబాద్ జిల్లా కాగ్నానదిలో యువకుల సాహసం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఓ వ్యక్తిని ఇద్దరు యువకులు సాహసం చేసి కాపాడారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం వీరిశెట్టిపల్లిలో జరిగింది. భారీ వర్షంతో నదిలో ప్రవాహానికి ఒక యువకుడు కొట్టుకుపోతున్న విషయం గమనించిన గ్రామానికి చెందిన హరి, శ్రావణ్ అనే ఇద్దరు యువకులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా నదిలోకి వెళ్లారు. నది మధ్యలో ఉన్న పచ్చికబయళ్లలో ఆ వ్యక్తిని ఆపారు. పరిస్థితిని గమనించిన గ్రామస్థులు వెంటనే తాడు అందించగా.. ఆ తాడు సాయంతో బయటికి తీసుకొచ్చారు. అక్కడి నుంచి 108 సాయంతో తాండూరు ఆస్పత్రికి తరలించారు. బాధితుడిని యాలాల మండలం అగ్గనూరు గ్రామానికి చెందిన నరసింహులుగా గుర్తించారు. ప్రాణాలను లెక్క చేయకుండా నదిలో దూకి వ్యక్తిని కాపాడిన ఇద్దరు యువకుల సాహసాన్ని గ్రామస్థులు అభినందించారు.


# కోర్టు ఆదేశాలిచ్చినా.. ఇంకా నాపై వల్గర్ కామెంట్స్ చేస్తున్నరు. మరోసారి పోలీసులకు చిరంజీవి కంప్లైంట్




**హైదరాబాద్ పెన్ పవర్:**మెగాస్టార్ చిరంజీవి మరోసారి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో తనపై అభ్యంతకర పోస్టులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తనపై అభ్యంతకరంగా కామెంట్స్ చేసిన దయా చౌదరి అనే ఎక్స్ హ్యాండిల్ ప్రొఫైల్స్ ను జోడిస్తూ ఫిర్యాదు చేశారు. సిటీ సివిల్ కోర్ట్ తీర్పు ఇచ్చినా.. ఇంకా తనపై ఇలాంటి వల్గర్ కామెంట్స్ చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేసు నమోదు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇటీవలే మెగాస్టార్చిరంజీవి డీప్ఫేక్బారిన పడిన సంగతి తెలిసిందే... కొందరు సైబర్క్రిమినల్స్డీప్ఫేక్సహాయంతో ఆయన అశ్లీల చిత్రాల్లో నటించినట్టు వీడియోలు క్రియేట్చేసి పలు వెబ్సైట్లలో పోస్ట్చేశారు. తన పేరు, రూపం ఉపయోగించి డీప్ఫేక్ సాయంతో కొందరు అశ్లీల వీడియోలు తయారు చేసి పోర్న్ సైట్లలో పోస్ట్చేస్తున్నారని, వాటిని తొలగించాలని సిటీ సివిల్కోర్టును సెప్టెంబరులో ఆశ్రయించారు. దీంతో కోర్టు అదే నెల 26న ఆయా వెబ్?సైట్లలో కంటెంట్?తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ వేదికలపై మెగాస్టార్ చిరంజీవి, అన్నయ్య పేర్లతో ఏఐ మార్ఫింగ్ చేయడంపై కూడా ఆంక్షలు విధించింది. అయితే మళ్లీ అక్టోబర్ 27న చిరంజీవి డీప్ఫేక్వీడియోలు క్రియేట్?చేసిన నిందితులను అరెస్ట్ చేయాలని సైబర్క్రైమ్పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. 'ఓ మహిళతో తాను లైంగిక చర్యల్లో పాల్గొన్నట్టు వీడియోలు సృష్టించి కొన్ని ప్లాట్ఫామ్స్?లో పోస్ట్?చేశారు. అవి పూర్తిగా ఏఐ డీప్ఫేక్ ద్వారా తయారు చేసినవి. ఈ వీడియోలు నా గౌరవానికి భంగం కలిగిస్తున్నాయి. దశాబ్దాల పాటు కష్టపడి సంపాదించుకున్న మంచిపేరును చెడగొడుతున్నాయి. అలాంటి వెబ్సైట్లు ఒకదానికొకటి కంటెంట్ను షేర్చేసుకుంటూ రీపోస్ట్ చేస్తున్నాయి" అని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో తనపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తున్నారని చిరంజీవి మరోసారి ఫిర్యాదు చేయడం చర్చనీయంశంగా మారింది.

# AI సెమీకండక్టర్ల తయారీలోకి హైదరాబాద్ ఐటీ కంపెనీ.. 20% పెరిగిన స్టాక్..!




**హైదరాబాద్ పెన్ పవర్:**గడచిన కొంత కాలంగా ఏఐ, సెమీకండక్టర్స్ వంటి రంగాల్లోకి కొత్తగా అనేక కంపెనీలు వ్యాపారాలను విస్తరిస్తున్నాయి. దీంతో భవిష్యత్తులో వీటికి మంచి ఆదాయ, వృద్ధి అవకాశాలు ఉండటంతో ఇన్వెస్టర్లు కూడా పెట్టుబడులకు వీటిని ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాదు కేంద్రంగా పనిచేస్తున్న చిన్న ఐటీ కంపెనీ ఏఐ చిప్స్ తయారీలోకి వస్తున్నట్లు ప్రకటించింది. దీనికోసం అమెరికాకు చెందిన సంస్థతో భాగస్వామ్యం కుదిరినట్లు ప్రకటించటంతో ఇంట్రాడేలో కంపెనీ షేర్లు భారీ ర్యాలీని నమోదు చేశాయి. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం మనం మాట్లాడుకోబోతున్నది బ్లూ క్లౌడ్ సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ గురించే. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న స్మాల్ క్యాప్ ఐటీ కంపెనీ ఎడ్జ్ ఏఐ సెమీకండక్టర్ల డిజైన్, తయారీలోకి ఎంట్రీ ఇస్తోంది. ఇందుకోసం అమెరికాకు చెందిన బైట్ ఎలిప్స్ సంస్థతో రూ.132 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ఐటీ కంపెనీ ప్రధానంగా ఆయిల్ అండ్ గ్యాస్ రంగంలోని కంపెనీల అవసరాల కోసం ప్రత్యేకంగా చిప్స్ తయారీ, డిజైనింగ్ చేపట్టనున్నట్లు వెల్లడించింది. ప్రాజెక్ట్ 18 నెలల్లో దశలవారీగా పూర్తి చేయాలని నిర్ణయించారు. భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారాన్ని విస్తరించాలని కంపెనీ చుస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థ సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సేవలను అందిస్తోంది. ఏఐ అవసరాల కోసం ఎడ్జి చిప్స్ రూపొందిస్తున్నట్లు కంపెనీ చెబుతోంది. దీని వల్ల ఏఐ టాస్క్లు డేటా సోర్స్ దగ్గరే పూర్తి చేయ్యోచ్చని.. రిమోట్ సర్వర్లకు డేటా పంపాల్సిన అవసరం ఉండదని కంపెనీ చెబుతోంది. చిప్స్ ఒక సెకనుకు టెరా ఆపరేషన్లు నిర్వహించే సామర్థ్యం కలిగి రియల్ టైం ఇంటర్ఫేస్ తో పనిచేస్తాయని వెల్లడైంది. దీంతో భారీ డేటాలను లోకల్ గానే ప్రాసెస్ చేయటం కుదురుతుందని బ్లూ క్లౌడ్ సాఫ్ట్ టెక్ చెబుతోంది.

**దూసుకుపోతున్న స్టాక్..**

బ్లూ క్లౌడ్ సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ కొత్తగా ఏఐ చిప్స్ తయారీ రంగంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించటంతో ఇంట్రాడేలో గరిష్ఠంగా 20 శాతం పెరుగుదలను నమోదు చేసింది. మధ్యాహ్నం 1.24 గంటల సమయంలో బీఎస్ఈలో స్టాక్ రేటు ఒక్కోటి 19 శాతం లాభంతో రూ.28.40 స్థాయిల వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ఈ స్టాక్ 52వారాల గరిష్ఠ ధర రూ.79.95 వద్ద ఉండగా..52 వారాల కనిష్ఠ ధర రూ.14.95 వద్ద ఉన్నాయి. అయితే ఇన్వెస్టర్లు లాభాల స్వాకరణకు మ్మొగ్గుచూపటంతో షేర్ ధర క్రమంగా తగ్గుతోంది.

# సికింద్రాబాద్- విజయవాడ రూట్ లో.. ఎక్కడికక్కడ నిలిచిపోయిన రైళ్లు



**హైదరాబాద్ పెన్ పవర్:**మోంథా తుఫాన్ ఎఫెక్ట్ తో తెలంగాణలో భారీ వర్షాలు పడుతున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ , నల్లగొండ, మెదక్ జిల్లాలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. చాలా చోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల స్టేషన్?లోకి భారీగా వరద నీరు చేరి రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రైల్వే అధికారులు పలు రైళ్లను రద్దు చేస్తున్నారు. కొన్ని రైళ్లను దారి మళ్లీస్తున్నారు. పలు చోట్ల భారీ వర్షం కారణంగా రైళ్లు రైల్వే స్టేషన్లోనే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. అటు బస్సులు లేక, రైళ్లు లేక ఎక్కడిక్కడే ఆగిపోయారు. సికింద్రాబాద్ టు విజయవాడ వెళ్లే రూట్లో పలు రైళ్లు రద్దు చేశారు అధికారులు. ఈస్ట్ కోస్ట్.. గోదావరి ఎక్స్ ప్రెస్, మహబూబా నగర్ ఎక్స్ ప్రెస్, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే గరీబ్ రథ్ ట్రైన్ ను రద్దు చేశారు. ఇంటర్ సిటీ.. ఈస్ట్ కోస్ట్ ఎక్స్ ప్రెస్ రైలు వరంగల్ రైల్వేస్టేషన్లో నిలిచిపోయింది. మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో కృష్ణా ఎక్స్ ప్రెస్ ... డోర్నకల్ రైల్వేస్టేషన్లో గోల్కొండ ఎక్స్ ప్రెస్ నిలిచిపోయింది. ఉండ్రాతి మడుగు రైల్వే స్టేషన్ లో కోణార్క్ ఎక్స్ ప్రెస్ ను నిలిపివేశారు అధికారులు . రైళ్ల రద్దు కావడంతో రైల్వే స్టేషన్లలోనే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రైల్వే స్టేషన్లలో హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేశారు అధికారులు. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. మరో వైపు రాగల 3గంటలు హైదరాబాద్ తో పాటు,హన్మకొండ,జోగులాంబ గద్వాల జిల్లా, మహబూబాబాద్,మహబూబ్ నగర్ , మేడ్చల్ మల్కాజ్ గిరి,, నారాయణపేట, రంగారెడ్డి, వరంగల్,వనపర్తి, యాదాద్రి భువనగిరి జిల్లాలకు వాతావరణ శాఖా భారీ వర్ష సూచన చేసింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని సూచించింది వాతావరణ శాఖ.

### శ్రీశైలంలో మోంథా తుఫాను అల్లకల్లోలం..అర్ధరాత్రి వర్షం బీభత్సం..

# కాలనీల్లో మోకాల్లోతు వరద నీరు



**హైదరాబాద్ పెన్ పవర్:**మోంథా తుఫాన్? బీభత్సం.. అర్ధరాత్రి కుండ పోత వర్షం.. విరిగినపడిన కొండచరియలు.. రోడ్లన్నీ బ్లాక్?.. రాకపోకలకు తీవ్ర అంతరాయం.. ఇండ్లలోకి మోకాల్లోతు వరద నీరు..రాత్రి మొత్తం బిక్కుబిక్కుమంటూ గడిపిన ప్రజలు. బుధవారం (అక్టోబర్?29) తెల్లవార్లు ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం మండంలోని ప్రజల పరిస్థితి. ఆంధ్రప్రదేశ్? లో మోంథా తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు పుణ్య క్షేత్రం అయిన శ్రీశైలం , దాని పరిసర ప్రాంతాల్లో వరదలు ముంచెత్తాయి. కుండపోత వర్షం అర్ధరాత్రి శ్రీశైలం మండల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. శ్రీశైలంలోని పలు కాలనీల్లో ఇండ్లలోకి మోకాల్లోతు వరద నీరు వచ్చి చేరింది. రోడ్లు కొట్టుకుపోయాయి. జనావాసాల్లోకి భారీ ఎత్తున వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు.

లింగాలగట్టులో మత్స్యకారుల ఇండ్లు నీట మునిగాయి. కొన్ని ఇండ్లు కొట్టుకుపోయాయి. ఓ వైపు వర్షం.. మరోవైపు వరద.. అర్ధరాత్రి నిద్ర లేకుండా బిక్కుబిక్కుమంటూ గడిపారు మత్స్యకారులు. మరోవైపు శ్రీశైలం డ్యాం కు సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు అడ్డుపడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.

### ఇంట్లో ఫ్రిడ్జ్, కూలర్ వైర్లను చెక్ చేస్తూ ఉండండి.. జయశంకర్ జిల్లాలో వైర్ తగిలి మూడేళ్ల చిన్నారి..



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రమాదం ఎప్పుడు ఏ రూపంలో వస్తుందో ఊహించడం కష్టం అంటే ఇదేనేమో. అప్రమత్తంగా ఉండకుంటే ఇంట్లో వాడే ఫ్రిడ్జ్, కూలర్ల వైర్లు కూడా యమపాశాలై ప్రాణాలు తీస్తాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూలర్ వైర్ తగిలి చిన్నారి మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. బుధవారం (అక్టోబర్ 29) జిల్లాలోని రేగొండ మండలం ఆర్జీ తండా గ్రామంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న ఎయిర్ కూలర్ వైరు తగిలి ఓ చిన్నారి మృతి చెందింది. గ్రామానికి చెందిన బానోతు వీరు, ప్రియాంకల కూతురు అంజలి (3) ఇంట్లో ఉన్న కూలర్ వైరు తగిలి మృతి చెందింది.కూలర్ వైరు ఒకటి కరెంటు బోర్డులో మరొకటి కిందపడి ఉండడంతో ఆడుకుంటూ వెళ్లి ముట్టుకుంది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో చిన్నారి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### భారీ వర్షంతో డోర్నకల్ లో నిలిచిపోయిన గోల్కొండ ఎక్స్ ప్రెస్

**హైదరాబాద్ పెన్ పవర్:**
మొంథా ప్రభావంతో విస్తారంగా వానలు కురవడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. పట్టాలపైకి వరద నీరు డోర్నకల్ స్టేషన్ లో గోల్కొండ ఎక్స్ప్రెస్ నిలిచిపోయింది. దీంతో డోర్నకల్ రైల్వే స్టేషన్లో పలు రైళ్లరాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్లో కోణార్క్ ఎక్స్ప్రెస్ను ఆపేశారు. కాజీపేట-విజయవాడ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు వర్షం కారణంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్కు అధికారులు సెలవు ప్రకటించారు.

### సైక్లోన్ డ్యూటీ చేయకుండా వెళ్లిన నలుగురు సిబ్బంది సస్పెండ్

**హైదరాబాద్ పెన్ పవర్:** సీతానగరం మండలం పెదభోగిల సెక్రటేరియట్కు చెందిన నలుగురు ఉద్యోగులను, మొంథా తుఫాన్ కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉన్న సమయంలో విధులు నిర్వర్తించకుండా సెక్రటేరియట్ను విడిచిపెట్టిఇంటికి వెళ్లినందుకు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.సస్పెండ్ అయిన వారిలో డిజిటల్ అసిస్టెంట్ బి. శంకరరావు, మహిళా సంక్షేమ సహాయకురాలు జి.సుమతి, ఆరోగ్య సహాయకురాలు జి. జానకి, మహిళా పోలీస్ ఆర్.అప్పలనరసమ్మ ఉన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## జమ్మికుంటలో దొంగల బీభత్సం..

## ఒకేరోజు వరుస దొంగతనాలు..




**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్మికుంట పట్టణంలో స్థానిక గాంధీ చౌరస్తా నుండి వీణవంక వెళ్ళు ప్రధాన రహదారి పక్కన పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో గల ఎస్ ఎల్ ఎస్ జువెల్లరీ షాపులో బుధవారం తెల్లవారుజామున సుమారు రెండుగంటల సమయంలో గాంధీ చౌరస్తా నుండి 100 మీటర్ల దూరంలో గల బంగారం షాపులో దొంగలు పడ్డారు. గడ్డపారలతో సెట్టర్ను పగలగొట్టి దొంగతనం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా సిటీ కేబుల్ లైన్

లో గల డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ లో కూడా చోరీ జరిగిందని స్థానికులు చెప్తున్నారు. ఒకేరోజు పట్టణంలో గల రెండు దుకాణాలలో చోరీ జరగడం స్థానిక వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. వెంటనేరంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో విచారణ చేస్తున్నారు. పూర్తి విచారణ చేసిన తర్వాత ఎంత సొత్తు దొంగతనం జరిగిందనే విషయాన్ని వివరాలు వెల్లడిస్తామని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణగౌడ్, తెలిపారు..

## హెచ్చరికలు బేఖాతరు.. వరద నీటిలో కొట్టుకుపోయిన డీసీఎం... డ్రైవర్ గల్లంతు..

**హైదరాబాద్ పెన్ పవర్:**మొంథా తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణలో విషాదం చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటేందుకు ప్రయత్నించి, ఓ డీసీఎం వ్యాను కొట్టుకుపోగా, డ్రైవర్ గల్లంతయ్యాడు. స్థానికులు వద్దని వారిస్తున్నా వినకుండా ముందుకు వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమైంది. ఈ ఘటన కొణిజర్ల మండలం, జనారం వంతెన సమీపంలోని నిమ్మవాగు వద్ద జరిగింది. తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో నిమ్మవాగు ఉప్పొంగి వంతెన పైనుంచి ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ఈ క్రమంలో, ఓ డీసీఎం డ్రైవర్ తన వాహనంతో వాగును దాటేందుకు సిద్ధమయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, ముందుకు వెళ్లవద్దని గట్టిగా హెచ్చరించారు. అయినా ఆ డ్రైవర్ వారి మాటలను పెడచెవిన పెట్టి వాహనాన్ని నీటిలోకి నడిపాడు. కొద్ది దూరం వెళ్లేసరికి ప్రవాహం ధాటికి డీసీఎం అదుపుతప్పి పక్కకు ఒరిగిపోయింది. చూస్తుండగానే ఆ ఎరుపు రంగు ట్రక్కు నీటిలో కొట్టుకుపోయింది. ఈ భయానక దృశ్యాలను కొందరు తమ ఫోన్లలో చిత్రీకరించారు. సమాచారం అందుకున్న అధికారులు గల్లంతైన డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# మధ్య భారత్ లో ఆదివాసి ప్రజల చంపడం ఆపండి

**మావోయిస్టు పార్టీకి విజ్ఞప్తి**
**మాజీ మావోయిస్టునేత దేవన్న**

**హైదరాబాద్ పెన్ పవర్:**మిత్రులారా కామ్రేడ్స్ ఈ వార్త కొన్ని భయంకరమైన పెద్ద పెద్ద ఘటనలు నేను పరిశీలించినప్పుడు ఈ వార్త రాయవలసి వస్తుంది అని మాజీ మావోయిస్టు నేత ఉమ్మడి కమాన్ పూర్ రానాపూర్ కు చెందిన ఎన్నికల

**రాజయ్య ఎలియాస్ దేవన్న పేర్కొన్నారు.**

మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు పార్టీ స్వయానా ముందస్తు ప్రకటించుకోన గన్ డౌన్ చేయడం జరిగింది గన్ డౌన్ చేసిన కాలమంతా పోలీస్ ల పై దాడుల రాజకీయ హత్యలు పార్టీ వైపు నుంచి ఒక్కటి కూడా జరగలేదు అని తెలిపారు. పార్టీ అనుకున్నట్టు ఈ విషయంలో బాగానే ఉంది ఈ విషయాల పట్ల నాకు కూడా ఏం అభ్యంతరం లేదు అదంతా పార్టీ వ్యవహారం కాబట్టి అందులోనేను జోక్యం చేసుకో తలుచుకోలేదు అన్నారు , కానీ మధ్య భారతంలో ఇన్ ఫార్మర్స్ పేరుతో కొట్టడం చంపడం అది ఆగలేదు అది కొనసాగింది అని తెలిపారు. ఇన్ ఫార్మర్స్ ఇచ్చే సమాచారం మూలంగా పార్టీకినష్టాల నుండి పెద్ద ప్రాణ నష్టాలు జరిగిన చరిత్ర మన ముందు చాలా ఉంది కానీ మిత్రులారా. పోలీసులు పెట్టే ప్రలోభాలు వాళ్ళ బెదిరింపులు డబ్బులు ఆశతో వారిచ్చే సమాచారంతో నష్టం జరుగుతుంది , కాబట్టి పార్టీవాళ్లను కొట్టడం చంపడం జరుగుతున్న ప్రక్రియ , ఇదంతా బాగానే ఉంది ఒక విషయాన్ని గమనించండి అన్ని తెలిసి రాజకీయ అవగాహన ఉండి కావాలని ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న విషయాల పట్ల పార్టీఎందుకు ఆదివాసీలకు శిక్షలు విధించినట్లు పార్టీ నుంచి ద్రోహం చేసి బయటకు వచ్చిన వ్యక్తుల పట్ల ఎందుకు శిక్షలు వేయడం లేదు అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు అని పేర్కొన్నారు ! ఒక విషయాన్ని ఈమధ్యకాలంలో చాలామంది ప్రజాసంఘాల మిత్రులు సామాన్య ప్రజలు ఈ విషయాలు కొన్ని చర్చించుకుంటున్నారు , . వేణుగోపాల్ భార్య ఒక బాధ్యత గల నాయకుని భార్య తను కూడా ఒక బాధ్యతల్లో ఉండి పార్టీతుపాకులు పార్టీ సొమ్ములతో పారిపోయి నడిపించిన తతంగం పార్టీకి తెలిసిందే , తుపాకులు ఎత్తుకొని పోయిన మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ సోను భార్య ను శిక్షిస్తామని ఎందుకు పార్టీ ప్రకటనచేయలేదని ప్రజలు మాట్లాడుకుంటున్నారు ! అట్లాగే మిత్రులారా సీసీ మెంబెర్స్ , రాష్ట్ర కమిటీ సభ్యులు , జిల్లా కమిటీ సభ్యులు , కమాండర్స్ పార్టీ ఆయుధాలతో లొంగిపోపోడం విషయంపై పార్టీ ప్రజా ద్రోహులుగావిప్లవ ప్రతిఘాత్క వ్యక్తులుగా పార్టీ ఖండించింది. అందుకే . ఒక చిన్న ఆదివాసి పేదవాడు ఇచ్చే పోలీస్ ఇన్ఫర్మేషన్ గ భావించి పార్టీ అనేకమంది పై మరణశిక్షలు విధిస్తున్నారు , విప్లవ ద్రోహులు చేసిన నష్టంఎంత గోరంగా ఉంటుందో రేపు ఇక ఎంత ఘోరంగా ఉంటుందో పార్టీకి తెలుసు విప్లవ ద్రోహం చేసిన చేయాలని చూస్తున్న పెద్ద నాయకులను వదిలిపెట్టి ఆదివాసులపై మరణ దండలు కొనసాగిస్తే ఇది ఏ న్యాయంకిందికి వస్తుంది అని ప్రశ్నించారు. ఈ విషయం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ లోతుగా ఆలోచించవలసిన అవసరం తప్పకుండా ఉంది అని సూచించారు ! ప్రస్తుతం విప్లవ సంక్షోభం గందరగోళం నాయకత్వమేపార్టీకి ద్రోహం తలపెడుతున్న ఈ కాలంలో ఆదివాసి ప్రజలు తెలిసి తెల్వక జరుగుతున్న తప్పులను కొంత సడలిస్తూ వారు నిజంగానే ఇన్ఫార్మర్స్ గ మారి ఉన్నాడనుకుంటే గ్రామాల నుండి ప్రాంతాల నుండి వారిని హిష్కరిస్తే మంచిది , కానీ విషయం కొంత ఇబ్బందిగా ఉన్నప్పటికీ అట్లా ఆలోచిస్తే ఈ ప్రత్యేక పరిస్థితులలో ఆదివాసి ప్రజల నుండి పార్టీపై గొప్ప విశ్వాసం పెరిగే అవకాశం ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

# కురుస్తున్న వర్షాలు... బెంబేలెత్తుతున్న రైతన్నలు...

## ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు...



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆరుగాలం కష్టపడ్డ రైతన్నలకు మళ్లీ వాయుగుండం రూపంలో రైతన్నలకు నష్టం వాటిలే పరిస్థితి నెలకొంది.వాయుగుండంతో కురుస్తున్న వర్షాలతో రైతులు బెంబేలెత్తుతున్నారు. మంగళవారం సాయంత్రం నుండి వర్షాలు ప్రారంభం కాగా కొన్నిచోట్ల వరి కోతలు ప్రారంభమై ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వేయడం జరిగింది. కమాన్ పూర్ మండలంలో 7600 ఎకరాల్లో వరి పంటను వేశారు. ప్రస్తుతం అవి పూర్తిగా కోత దశలో ఉన్నాయి. అకాలవర్షం కారణంగా రైతన్నల గుండెల్లో గుబులు ప్రారంభమైంది. ఇప్పటికే చాలా చోట్ల వరి కోతలు కాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవ డంతో రైతన్నలు ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్నివే శారు. కమాన్ పూర్ మండలంలోని నాగారం, లింగాల గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రంలో ముందస్తుగానే వేయడంతో భారీ వర్షం కారణంగా ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. అలాగే లింగాల శివారులోని 84 సర్వేనెంబర్లు 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దీన్ని ఐకెపి వరి కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వం కేటాయించాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్నట్లు నాగారం మాజీ సర్పంచ్ సాగే శ్రీధర్ రావు తెలిపారు. అలాగేప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని పాక్స్ కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్,ఐకెపి ఎపిఎం పద్మ తెలిపారు. రైతుల వరి ధాన్యం నల్లబడక ముందే వెంటనేవరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. కాగా సింగల్ విండో మరియు బిజేపీ ఆధ్వర్యంలో వెంటనే వారి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని పేర్కొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి: పెన్ పవర్:** గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష
నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని, అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్యపనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్తవేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాల ని , కాల్వల పక్కన ఉన్నచెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలా గా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యం లో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించా రు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహనకల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరాచేయాలని కలెక్టర్ సూచించా రు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలి





**జయశంకర్ భూపాలపల్లి. పెన్ పవర్:** జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు.జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లుపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసం చులు, టర్పాలిన్‌లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు.
కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, గరిష్టంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ ఐక్యత మార్చ్ విజయవంతం చేయాలి..

## బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి..



**జమ్మికుంట, పెన్ పవర్:**బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, ఆధ్వర్యంలో బుధవారం రోజున ఇల్లందకుంట లో సర్దార్ ఐక్యత మార్చ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ, జయంతి సందర్భంగా తేది 31-10-2025 రోజున కరీంనగర్ లో తెలంగాణ చౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించే కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తెచ్చి, భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్,అబ్బిడి తిరుపతి రెడ్డి, తడిగోప్పుల రమేష్, నల్ల దేవేందర్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, చదువు సాయిరెడ్డి, కోడం భరత్, కంకణాల భాస్కర్ రెడ్డి, అశోక్, సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు

## డి అండ్ హెచ్ ఓ మధుసూదన్



**జయశంకర్ భూపాలపల్లి: పెన్ పవర్:** ప్రైవేటు ఆసుపత్రులు నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,మేధా హాస్పిటల్, సంజీవని ఈఎన్టి హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రి గదులను పరిశీలించారు ఆక్సిజన్ తో కూడిన పడకలను తనిఖీ చేశారు ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టివ్ ప్రకారంగా అన్ని వివరాలను బోర్డుపైన నమోదు చేశారా లేదా అని వివాలను ఆరా తీశారు ప్రతి ఆసుపత్రిలో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది వివరాలను బోర్డుపై ఉండే విధంగా చూడాలన్నారు జిల్లా కేంద్రంలోని అన్ని ఆసుపత్రులు గైడ్లైన్స్ ప్రకారంగా ఉండాలన్నారు జిల్లాలో ఏ ఆసుపత్రి గాని రిజిస్టర్ లేకుండా పని చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు వాటికి అయ్యే ఫీజుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు రోగుల కోసం స్ట్రెక్చర్లు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను తీసుకువెళ్లడానికి చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులను ఆదేశించారు ఆస్పత్రి ఫార్మసీ ఎవరి పేరు మీద ఉందో ఫార్మసీలో వారు మాత్రమే ఉండాలని ఆదేశించారు ఆసుపత్రిలో అన్ని విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా రోగులను అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అన్ని విభాగాల్లో సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని ఫైర్ సర్వీస్ లలో భాగంగా వైద్యులకు వైద్య సిబ్బంది సెక్యూరిటీ ట్రైనింగ్ ఇవ్వాలని తెలియజేశారు.
ఆసుపత్రులలో సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ల పేర్లు మాత్రమే డిస్ప్లేలో ఉండాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి డెమో శ్రీదేవి పాల్గొన్నారు.